విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

ఆదివారం, నవంబర్ 17 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 41

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు




వివరాలు 2లో




వివరాలు 2లో

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై

## ఈడీ కొరడా

అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత



● ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది ● ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం ● భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం ● హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ● ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు ● పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

**న్యూఢిల్లీ, నవంబర్ 16:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు.శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలం కషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. “ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు” అని ఆయన అన్నారు.అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని

వివరాలు 2లో

లగచర్ల ఘటనలో

## దర్యాప్తు ముమ్మరం

### మరో 8 మంది అరెస్ట్.. కలెక్టర్‌కు అదనపు భద్రత



**వికారాబాద్,నవంబర్16:** లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలు లో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో

వివరాలు 2లో

## కుటుంబ సమగ్ర సర్వేపై కీలక వాక్యాలు చేసిన మంత్రి పొన్నం....



**హైదరాబాద్, నవంబర్ 16 :** తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్ లను నియమించారు. వీరు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో వారందరి విషయాలను అడిగి తెలుసుకుని సర్వే చేస్తున్నారు.ఇకపోతే ఈ సర్వేకు రాష్ట్రవ్యాప్తంగా కాస్త వ్యతిరేకత కూడా వస్తున్న సంగతి తెలిసిందే. కొంతమంది ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించి ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలను తెలియజేయగా

వివరాలు 2లో

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..



### బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు
### కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన

**హైదరాబాద్, నవంబర్ 16 :** మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ

వివరాలు 2లో

## బాసరలో ఉద్రిక్తత



వివరాలు 2లో



● ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు ● తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది ● మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం ● ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్

## శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

**చంద్రాపూర్,నవంబర్ 16:** శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు.

వివరాలు 2లో

## శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్, నవంబర్ 16 : విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

### - ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్

నల్లగొండ,నవంబర్16:నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపా రు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయా లని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## లగచర్ల ఘటనలో దర్యాప్తు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది.

## మెదక్ జిల్లా పిఆర్టియు కార్యదర్శిగా ప్రవీణ్..



**పాపన్నపేట,నవంబర్,16, మెదక్ టుడే న్యూస్:** పి ఆర్ టి యు మెదక్ జిల్లా కార్యదర్శి గా ప్రవీణ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సుంకర కృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రవీణ్ ప్రస్తుతం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. వీరి నియామకం పట్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పంతులు రాజు, సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

# శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

(మొదటి పేజీ తరువాయి)

ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు




/హైదరాబాద్, నవంబర్ 16 :రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని TGPSC సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

- అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు




న్యూఢిల్లీ, నవంబర్ 16: బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ౌ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

## కుటుంబ సమగ్ర సర్వేపై కీలక వాక్యాలు చేసిన మంత్రి పొన్నం....

(మొదటి పేజీ తరువాయి)

మరికొందరు మాత్రం మా వ్యక్తిగత విషయాలు మీకెందుకు తెలియచేయాలి అంటే ప్రశ్నిస్తున్నారు.ఇలా పూర్తి వివరాలను తెలియజేయకపోవడమే కాకుండా తమ ఇంట్లో కారు లేదా కరెంట్ బిల్లు అధికంగా వచ్చిన ఫ్రిడ్జ్ కూలర్లు వంటివి ఉంటే ప్రభుత్వ పథకాలు రాకుండా చేస్తారని అందులో భాగంగానే ఈ సర్వే అంటూ కొంతమంది ఈ సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇలా సమగ్ర కుటుంబ సర్వే గురించి వస్తున్నటువంటి ఈ తప్పుడు వార్తలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు.తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ఒక చారిత్రాత్మకమైన సర్వే అని తెలిపారు. ఈ సర్వే కారణంగా ప్రతి ఒక్కరు కూడా వారి పూర్తి వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని అయితే ఈ విషయాలన్నింటిని కూడా చాలా గోప్యయంగా ఉంచుతామని తెలిపారు. తమకు సమాచారం ఇవ్వటం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క పథకం కూడా ఆగిపోదు వీలైతే మరిన్ని పథకాలు రావడానికి కూడా అవకాశం ఉంటుందని వెల్లడించారు.ఈ సర్వేకు ఎలాంటి రాజకీయాలతో పనిలేదు ఈ సర్వే విషయంపై కేబినెట్ ఆమోదం వచ్చిన తర్వాతనే సర్వే చేయడం ప్రారంభించామని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా ఇంటింటికి వచ్చిన ఎన్యూమరేటర్ల పట్ల దుర్భాషలాడిన లేదా వారిపై దాడి జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం హెచ్చరించారు. ఇక చాలామంది బ్యాంక్ ఖాతా గురించి అడిగితే చెప్పడం లేదని మేము బ్యాంక్ డీటెయిల్స్ ఎక్కడ తీసుకోలేదని కేవలం బ్యాంక్ ఖాతా ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నట్టు ప్రభాకర్ తెలిపారు.

# బాసరలో ఉద్రిక్తత



బాసర, నవంబర్ 16: విద్యార్థులకు ఫీజు బకాయిలు, పెండింగ్ స్కాలర్ షిప్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్స్ చెల్లించక పోవడంతో విద్యార్థుల చదువులు గాలిలో దీపంలా మారాయని విద్యార్థి సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇసిఐఎల్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ మహా ర్యాలీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పాల్గొని నిరసన ప్రదర్శనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజులు చెల్లించాల్సి ఉందని అన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం వందల కోట్లు ఉన్న - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా నిధుల్విలేదని విమర్శించారు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులంటే పట్టించు కోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగు తుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజ మాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసామని, కాని ప్రభుత్వానికి బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గత 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80 వేల కోట్లైతే ఆదాయం లక్ష కోట్లని, ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్‌లు, ఫీజుల బకాయిలు రూ. 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. కాలేజీ కోర్సులు చదువు తున్న విద్యార్థులకు స్కాలర్షిప్పులు స.రానికి రూ. 5500 చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి రూ. 20వేలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేలు స్కాలర్‌షిప్ ఇస్తున్నారని తెలిపారు. డిగ్రీలు చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలంర్షిప్ 20 వేలకు పెంచాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

### విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



హైదరాబాద్, నవంబర్ 16 : ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
ఆదివారం, నవంబర్ 17 2024

# సంపాదకీయం

## ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం

ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్దితో ఆలోచించడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది.

# మెదక్ జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కలెక్టర్







**(మెదక్ ప్రతినిధి)నవంబర్,16, మెదక్ టుడే న్యూస్:**
మెదక్ డిగ్రీ కాలేజ్ గ్రూప్ ఎగ్జామ్‌చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌మెదక్ డిగ్రీ కాలేజ్ గ్రూప్ -03 ఎగ్జామ్ ఎగ్జామ్ హాల్ సీసీ కెమెరాస్ పరిశీలిస్తున్న కలెక్టర్‌మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం స్థానిక మెదక్ డిగ్రీ కళాశాల లో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కుగ్రూప్ -3 శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ -3 పరీక్షలను సమన్వయంతో, సజావుగా నిర్వహించాలని , ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు.19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా, తూప్రాన్ సబ్ డివిజన్లో -07 సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుండా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు.అభ్యర్థుల అటెండెన్స్ ఆరోపణలకు తావివ్వకుండా చూడాలనితెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్లైన్ అటెండెన్స్ లో వ్యత్యాసం రాకుండా నిర్వహించాలని అన్నారు.అభ్యర్థుల వెంట సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జస్ లను పరీక్ష కేంద్రాలకు తీసుకరాకూడదని తెలిపారు. ప్రతీ సెంటర్ ముందు సెంటర్ పేరు, సెంటర్ కోడ్, లు తెలిపేవిధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు.ప్రతీ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ కిట్ తో పాటు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2 గంటలకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈశిక్షణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -03 ఎగ్జామినేషన్ సెంటర్స్
మెదక్-12
నర్సాపూర్-03
తూప్రాన్ -02
రామాయంపేట-02
మొత్తం 19 సెంటర్లు
గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు-5867..

# జిల్లాలో గ్రూప్ III పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్త్ - పరీక్ష కేంద్రాల దగ్గర 163 బి ఎన్ ఎస్ ఎస్

**(144 సెక్షన్) అమలుపరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు. జిల్లా ఎస్పీ శ్రీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి..**



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,16, మెదక్ టుడే న్యూస్:**
ఈనెల 17, 18వ తేదీలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లాలో జరగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేయడం జరిగింది. గ్రూప్-III సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి. మొత్తం జిల్లాలో 5867 మంది పరీక్షకు హాజరుకానున్నారు.లి

అందుకు గాను పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు.

మొత్తం జిల్లాలో 200 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింద. ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని ఎస్పీ తెలిపినారు.పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 బి.ఎన్.ఎస్ సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు,ఊరేగింపులు, ర్యాలీలులాంటివి నిర్వహించ కూడదని,అనవసరంగా గుంపులుగుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు.గ్రూప్-III సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ,నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని,అభ్యర్థులకు సూచనలు.పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 08.30 నుండి 09:30 గంటల నుండి ఉదయం సెషన్‌కు మరియు మధ్యాహ్నం 01.30 నుండి 02:30 వరకు మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు.ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, ఎలాంటి వాచ్ లు, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు.పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది.అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# ధాన్యం త్వరగా అన్లోడింగ్ చేసుకోకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,16, మెదక్ టుడే న్యూస్:**శనివారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించి ప్యాక్స్ కొనుగోలు కేంద్రం, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల దగ్గర నుండి ధాన్యం లారీల ద్వారా రవాణా చేసి మిల్లులకు వచ్చినప్పుడు మిల్లర్స్ త్వరితగతిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని హెచ్చరించారు . ఇకముందు ఇలాంటివి జరిగితే మిల్లర్స్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు.మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, మిల్లర్స్ బ్యాంకు గ్యారంటీ ఇవ్వకపోవడం వల్ల కొనుగోలు డిలేజరిగిందని ప్రస్తుతం జిల్లాలో 73 మిల్స్ అందుబాటులోకి వచ్చినవని కొనుగోలు వేగంగా జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో పేమెంట్ జరిగే విధంగా చర్యలు చేపట్టామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వే కి శ్రీకారం చుట్టిందన్నారు.జిల్లా వ్యాప్తంగా 02 లక్షల 20 వేల కుటుంబాలకు గాను 1600 మంది ఎన్యూమరేటర్స్,170 మంది సూపర్వైజర్, నియమించుకొని సర్వే ప్రక్రియను జిల్లాల సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.జిల్లాలో నిన్నటి వరకు 47 సర్వే ప్రక్రియ పూర్తి చేశామని,ప్రజలందరూ ఎటువంటి సందేహాలకు గురికాకుండా, నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరిం చాలన్నారు. సర్వే ఫారంలో ప్రధాన ప్రశ్నలలో ఎలాంటి సమస్య ఎదురైన వెను వెంటనే ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లు మరింత సమాచారం తెలుకోవడం కోసం ప్రణాళిక శాఖ నుండి అందించినటువంటి ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాల పుస్తకంలో చూసుకోని ఎప్పటికప్పుడు సవరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇస్తా.. మీ అమ్మ, నాన్నను చంపేస్తా.. యువతిని బెదిరించిన యువకుడు

**హైదరాబాద్ :** ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇస్తా.. మీ అమ్మ, నాన్నను చంపేస్తానని ఓ యువకుడు.. యువతిని బెదిరించాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో జరిగింది. బెదిరింపులతో ఆగని యువకుడు.. లైంగిక వేధింపులకు పాల్పడినట్టు యువతి ఆరోపించింది. తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని పోలీసులను ఆశ్రయించింది. బాధిత యువతి తెలిపిన కథనం ప్రకారం.. చెరుకుపల్లి విజయ్ అనే వ్యక్తి తనకు ఇన్‌స్టా గ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. ఫ్రెండ్‌గా ఉంటు తరువాత తనను ప్రేమ పేరుతో వేధింస్తున్నాడని బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని తెలిపింది. సరదాగా ఉన్న సమయంలో ఇద్దరు కలిసి దిగిన ఫోటోస్, వీడియోలు అందరికి చూపిస్తా అంటూ బెదిరించినట్టు యువతి వాపోయింది. కాలేజీ నుండి వస్తున్న సమయంలో వెంటపడి.. బలవంతంగా తన బైక్ మీద ఎక్కించుకుని నిర్మా



నుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి హత్యాచారం చేసాడని విద్యార్థిని ఆరోపించింది. చాలా సార్లు కాలేజీలో వెంటబడి కొట్టాడని, బంధువుల అందరికి ఫోన్ చేసి మీ బిడ్డని చంపుతా అని బెదిరిస్తున్నాడని వాపోయింది. యువకుడి నుంచి తన కుటుంబానికి ప్రాణహని ఉందని భయాందోళన వ్యక్తం చేసింది. యువతి ఇంటికి వచ్చి అడ్డుపడ్డ తన తండ్రి మీద దాడికి దిగాడని.. తనకు తెలిసిన కొంత మంది అమ్మాయిలను కూడా ఇలాగే బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని యువతి తెలిపింది. గతంలో కూడా నాగార్జునసాగర్‌లో కంప్లైంట్ ఇవ్వగా.. అక్కడ కూడా కేసు అయ్యిందని పోలీసులు వెల్లడించారు. చెరుకుపల్లి విజయ్‌పై చర్యలు తీసుకోవాలని యువతి డిమాండ్ చేసింది.
పోలీసులకు భయపడి..డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌కు భయపడి యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఈ ఘటన శంషాబాద్ ఏరియాలో జరిగింది. శంషాబాద్ ఫ్లైఓవర్ పై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. పోలీసులను చూసి, మద్యం మత్తులో ఉన్న యువకుడు రాంగ్ రూట్లో రివర్స్ తీసుకున్నాడు. రాంగ్ రూట్లో వేగంగా వెళ్తూ ఓ కారును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

# కురుమూర్తి స్వామి జాతరకు వెళ్తున్నారా.. అయితే వీరితో జాగ్రత్త!

**హైదరాబాద్ :** కురుమూర్తి స్వామి జాతరకు భక్తులు వేలాదిగా తరలి వెళ్తున్నారు. జాతరలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. ఇదే అదునుగా కొందరు రెచ్చిపోతున్నారు. భక్తులను నిండా ముంచుతున్నారు. కట్టిడి చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కురుమూర్తి స్వామి జాతరశ్రీకురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కురుమూర్తి స్వామి జాతరకు భక్తుల తాకిడి భారీగా పెరుగుతోంది. దీంతో దేవస్థానం ప్రాంగణంలో వ్యాపారాలు నిర్వహించే వారు ధరలను అమాంతం పెంచేశారు. కొబ్బరికాయలు మొదలు.. దీపం సామగ్రి వరకు.. అన్నింటిని అధిక ధరలకు అమ్మి భక్తుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ధరల్ని కట్టడి చేయాల్సిన ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని.. భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరికాయల విక్రయానికి వేలం పాటలో ఓ వ్యాపారి రూ.54 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు. నిబంధనల ప్రకారం ఒక్కో కొబ్బరికాయ, అగరబత్తీలను రూ.25కే విక్రయించాలి. ఇతరులు విక్రయించడానికి అనుమతి ఉండదు. అయితే.. ఆ వ్యాపారి నిబంధనలను ఉల్లంఘించి తన దుకాణాన్ని మూసివేశాడు. అక్కడి చిరు వ్యాపారులతో ఒప్పందం చేసుకున్నాడు. వారితో విక్రయిస్తున్నారు. వారు ఒక్కో కొబ్బరికాయను రూ.35 చొప్పున రెండు రూ.70కి తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. దీపం వెలిగించడానికి కావాల్సిన సామగ్రి విక్రయానికి సదరు వ్యాపారి రూ.13 లక్షలకు టెండర్‌ను దక్కించుకున్నారు. సామగ్రిని రూ.30 విక్రయించాలి. ఇతను భక్తుల నుంచి అదనంగా రూ.20 వసూలు చేసి రూ.50 విక్రయిస్తున్నారని భక్తులు చెబుతున్నారు. ఇక కూల్‌డ్రింక్స్ విక్రయాలకు సంబంధించి వేలం పాటలో కాంట్రాక్టర్ రూ.16.50 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు. ఎమ్మార్పీకే విక్రయించాలని నిబంధన. 200 మిల్లీలీటర్ల బాటిల్‌పై ఎమ్మార్పీ రూ.10 ఉండగా రూ.20 విక్రయిస్తున్నారు. 500 మిల్లీలీటర్ల బాటిల్‌పై ఎమ్మార్పీ రూ.20 ఉండగా 30 రూపాయలకు అమ్ముతున్నారు. అధికారులు



కొబ్బరికాయ, అగరబత్తులు రూ.25కే అని బోర్డు ఏర్పాటు చేసినా ఫలితం శూన్యం అని భక్తులు చెబుతున్నారు. దీపం సామగ్రిని రూ.50 విక్రయిస్తున్నారని వాపోతున్నారు. వ్యాపారులతో బేరం చేయలేక తప్పనిసరిగా కొనుగోలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నామని.. వారి దోపిడీని కట్టడి చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. కొబ్బరికాయ రూ.25, దీపం రూ.30, కూల్ డ్రింక్స్ ఎమ్మార్పీకే విక్రయించాలని స్పష్టం చేస్తున్నారు. నిబంధనలు ఉల్లఘించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని దేవాదాయ హెచ్చరిస్తున్నారు.


# ఓఆర్ఆర్ దాటిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్, జోరందుకున్న గృహవిక్రయాలు



**హైదరాబాద్ :** హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దూసుకుపోతుంది. ఔటర్ రింగ్ రోడ్డు దాటి రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. అలాగే ఈ ఏడాది మూడో త్రైమాసికంలో(జులై-సెప్టెంబర్) నగరంలో 12700 ఇండ్లు అమ్ముడయ్యాయి. వెస్ట్ హైదరాబాద్ లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఓఆర్ఆర్ దాటిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్, జోరందుకున్న గృహవిక్రయాలుహైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. గృహ విక్రయాలు క్రమంగా స్పీడందుకుంటున్నాయి. ఈ ఏడాది మూడో త్రైమాసికం జులై-సెప్టెంబర్ మధ్య నగరంలో 12700 ఇండ్లు అమ్ముడుపోయాయి. మరో 13900 యూనిట్లు విక్రయానికి రెడీ అయ్యాయి. అయితే రెండో త్రైమాసికంతో పోలిస్తే ఇండ్ల విక్రయాలు 16 శాతం క్షీణించాయి. కొత్త యూనిట్లు ఒక శాతం పెరిగాయని అనరాక్ అధ్యయనం ప్రకటించింది. హైదరాబాద్ వెస్ట్ జోన్ లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్వార్టర్ లో మొత్తం ఇళ్ల అమ్మకాల్లో 53 శాతం వెస్ట్ జోన్ లోనే జరిగాయి. అనంతరం నార్త్ జోన్ లో 28 శాతం, సౌత్ జోన్ లో 13, ఈస్ట్ జోన్ లో 4 శాతం గృహాలు అమ్ముడయ్యాయి. ఇక సెంట్రల్ హైదరాబాద్‌లో ఇండ్ల అమ్మకాలు ఒక శాతంగా ఉన్నాయి. దేశంలోని ఏడు మెట్రో నగరల్లోని ఇండ్ల అమ్మకాల్లో హైదరాబాద్ వాటా 12 శాతంగా ఉంది. పెరిగిన అద్దెలుహైదరాబాద్ నగరంలో అపార్ట్‌మెంట్ల ఒక చదరపు అడుగు ధర సగటున రూ.7,150 లుగా ఉందని అనరాక్ సంస్థ తెలిపింది. మూడో త్రైమాసికంలో హైదరాబాద్‌లో లక్షల గృహాల ఇన్వెంటరీ ఉందని సమాచారం. నగరంలో తొలిసారిగా ఇన్వెంటరీ లక్ష యూనిట్లను దాటిందని ఈ సర్వే సంస్థ తెలిపింది. దేశంలోని ఇన్వెంటరీలో 18 శాతం హైదరాబాద్ నగరానిదే ఉంది. ఇందులో వెస్ట్ హైదరాబాద్ దే హవా. నగరంలో గత మూడు నెలల్లో ఇళ్ల అద్దెలు 1 నుంచి 4 శాతం, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగు ధరలు 3 నుంచి 5 శాతం మేర పెరిగాయని తెలుస్తోంది. చదరపు అడుగు ధర సగటున ఎల్బీనగర్ లో రూ.6800, మియాపూర్ లో 6700, గచ్చిబౌలీలో రూ.8900, కొండాపూర్ లో రూ.8600గా ఉంది. డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇండ్ల అద్దెలు నెలకు రూ.14-42 వేల మధ్యలో ఉన్నాయి. మూడో త్రైమాసికంలో నగరంలో 13900 ఇండ్ల యూనిట్లు విక్రయానికి సిద్ధం కాగా.. వీటిల్లో లగ్జరీ గృహాల వాటా అత్యధికంగా ఉంది. వీటిల్లో 60 శాతం ఇండ్లు రూ.1.5 కోట్లకు పైగా ధర ఉన్న ప్రీమియం గృహాలే ఉన్నాయి. రూ.40 నుంచి 80 లక్షల ధర ఉన్న ఇండ్లు 3 శాతం, రూ.80 లక్షల-రూ.1.5 కోట్ల ధర ఉన్న యూనిట్ల వాటా 37 శాతం, రూ.1.5 నుంచి 2.5 కోట్ల ధర ఉన్న ఇండ్ల వాటా 40 శాతం, రూ.2.5 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న ఇండ్ల యూనిట్ల వాటా 20 శాతంగా ఉందని అనరాక్ సంస్థ తెలిపింది. రింగ్ రోడ్డు దాటిన రియల్ ఎస్టేట్ వ్యాపారంహైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి పెట్టింది పేరు. దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ లో హైదరాబాద్ కు గణనీయమైన వాటా ఉంది. అయితే నగరంలో రియల్ ఎస్టేట్ ఔటర్ రింగ్ రోడ్ దాటిపోయింది. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, ఇండిపెండెంట్ హౌస్‌లు రింగ్ రోడ్డు అవతల ఎక్కువగా లభ్యమవుతున్నాయి. విల్లాలు ఎక్కువగా ఔటర్ రింగ్ రోడ్ తర్వాతనే నిర్మిస్తున్నారు. పదేళ్లలో హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం బాగా విస్తరించింది. ఔటర్ రింగ్ రోడ్డును దాటి నగరం విస్తరించింది. విజయవాడ, ముంబయి, నాగపూర్, శ్రీశైలం హైవేల సమీపంలో ఔటర్ ఎగ్జిట్ నుంచి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఈ ఏరియాలో ధరలు క్రమంలో పెరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇక్కడ మధ్యతరగతికి అందుబాటులో ధరలు ఉన్నాయి. చిరుద్యోగులు కొనుగోలు చేసేలా అపార్టుమెంట్లు ఉన్నాయి. ఉద్యోగులు సైతం కొనుగోలు చేసేలా ఇండిపెండెంట్ హౌస్‌లు అందుబాటులో ఉన్నాయి.

# పుట్టినరోజు నాడే విషాదం ఫిలిప్పీన్స్ లో తెలంగాణ వైద్య విద్యార్థిని సూసైడ్

**హైదరాబాద్ :** పుట్టిన రోజు నాడే ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. సంగారెడ్డి జిల్లాకు చెందిన స్నిగ్ధ ఫిలిప్పీన్స్ లో ఎంబీబీఎస్ చదువుతోంది. బర్త్ డే విషెస్ చెప్పడానికి రూమ్ కి వెళ్లి చూడగా.. స్నిగ్ధ ఫ్యాన్ కు ఉరి వేసుకొని కనిపించింది. కుమార్తె మరణవార్త విన్న కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. చింతా స్నిగ్ధ (20) ఉన్నత చదువుల కోసం ఫిలిప్పీన్స్ దేశానికి వెళ్లిన సంగారెడ్డి జిల్లా ఎంబీబీఎస్ విద్యార్థిని తన పుట్టినరోజు నాడే గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. కూతురి మరణ



వార్త విన్న తల్లితండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనతో పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఎంబీబీఎస్ చదవడానికి వెళ్లి వివరాల్లోకి వెళ్తే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన చింత అమృత్ రావు మెదక్ పట్టణంలో విద్యుత్ శాఖలో డి.ఈ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కుమార్తె చింతా స్నిగ్ధ (20) ఎంబీబీఎస్ చదవడానికి 22 సెప్టెంబర్ 2021 లో ఫిలిప్పీన్స్ దేశానికి వెళ్ళింది.

# మార్కెట్లో కవాసాకి జడ్ హెచ్2.. జడ్ హెచ్2 ఎస్ఈ బైక్స్ ఆవిష్కరణ.. రూ.24.18 లక్షల నుంచి షురూ..!



**హైదరాబాద్ :** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ కవాసాకీ ఇండియా భారత్ మార్కెట్లోకి 2025 జడ్ హెచ్2 జడ్ హెచ్2 ఎస్ఈ మోటారు సైకిళ్లను ఆవిష్కరించింది. 2025 జడ్ హెచ్2 మోటారు సైకిల్ రూ.24.18 లక్షలు (ఎక్స్ షోరూమ్), జడ్ హెచ్2 ఎస్ఈ మోటారు సైకిల్ రూ.28.59 లక్షలు పలుకుతుంది. రెండు మోటారు సైకిళ్లు ఒకేలా ఉన్నా, జడ్ హెచ్2 ఎస్ఈ సైకిల్‌లో మరింత ప్రీమియం హార్డ్ వేర్ ఉంటుంది. మెటాలిక్ మ్యాట్టె గ్రాఫెన్ స్టీల్ గ్రే లేదా మిర్రర్ కోటెడ్ బ్లాక్, స్టాండర్డ్ మోడల్ ఎమరాల్డ్ బ్లేజ్డ్ గ్రీన్ లేదా మెటాలిక్ మ్యాట్టె గ్రాఫీన్ స్టీల్ గ్రే లేదా మెటాలిక్ డియాబ్లో బ్లాక్ మెషిన్ 2025 పవర్ ఫుల్ సూపర్ చార్జ్‌డ్ జడ్ హెచ్2 ఎస్ఈలభిస్తుంది. రెండు మోటారు సైకిళ్లు 998సీసీ, ఇన్ లైన్ ఫోర్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ కలిగి ఉంటాయి. గరిష్టంగా 11,000 ఆర్పీఎం వద్ద 197.2 బీహెచ్పీ విద్యుత్, 8,500 ఆర్పీఎం వద్ద 137 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. స్లిప్, అసిస్ట్ క్లచ్ తోపాటు 6-స్పీడ్ గేర్ బాక్స్ ఉంటాయి. బ్రేకింగ్ సెటప్‌లో ట్విన్ 320ఎంఎం ఫ్రంట్ డిస్క్, సింగిల్ 260ఎంఎం రోటర్ ఉంటాయి. జడ్ హెచ్2 మోటారు సైకిల్‌లో నిసిన్ మాస్టర్ సిలిండర్ తోపాటు బ్రెంబో ఎం 4.32 మోనోబ్లాక్ కాలిపర్, జడ్ హెచ్2 ఎస్ఈ మోటార్ సైకిల్ లో హై-స్పెక్ బ్రెంబో స్టైలెమా మోనోబ్లాక్ కాలిపర్, బ్రెంబో ఫ్రంట్ మాస్టర్ ఉంటాయి.

# టీజీ టెట్ అభ్యర్థులకు అలర్ట్.. 22 వరకు ఎడిట్‌కు ఛాన్స్

**హైదరాబాద్ :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెట్ అభ్యర్థులను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అలర్ట్ చేసింది. దరఖాస్తుదారులు తమ అప్లికేషన్‌ను ఈ నెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనే వెబ్‌సైట్ ద్వారా ఎడిట్ చేసుకోవచ్చు. తదితర వివరాల కోసం 7032901383, 9000756178 నంబర్లను సంప్రదించొచ్చు. ఇక దరఖాస్తులకు చివరి తేదీ నవంబర్ 20.
ఈ ఏడాది మేలో నిర్వహించిన టెట్‌కు హాజరై, అర్హత సాధించని వారికి ఉచితంగా దరఖాస్తు చేసుకునేందు వెసులుబాటును కల్పించింది. డిసెంబర్ 26 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశముండగా, 2025 జనవరి 1 నుంచి 20 వరకు టెట్ పరీక్ష లను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఫిబ్రవరి 5న టెట్ ఫలితాలను విడుదల చేస్తారు.

# స్పోర్టీ లుక్‌తో భారత్ మార్కెట్లోకి 2024 బీఎండబ్ల్యూ ఎం340ఐ కారు..


**హైదరాబాద్ :** ప్రముఖ జర్మనీ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ భారత్ మార్కెట్లోకి స్పోర్టీ ఎడిషన్ కంపాక్ట్ సెడాన్ కారు 2024-బీఎండబ్ల్యూ ఎం340ఐ ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.74.90 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఆసక్తిగల వారి నుంచి కార్ల బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. తొలిసారి భారత్ మార్కెట్లో బీఎండబ్ల్యూ ఎం340ఐ కారును ఆవిష్కరించారు. 2022లో బీఎండబ్ల్యూ ఎం340ఐ ఫేస్‌లిఫ్ట్‌ఆవిష్కరించింది. న్యూ వీల్స్, అప్‌డేటెడ్ సస్పెన్షన్, ఫ్రెష్ ఇంటీరియర్ థీమ్‌తో వస్తోందీ బీఎండబ్ల్యూ ఎం340ఐ స్పోర్టీ కారు. ఆర్కిటిక్ రేస్ బ్లూ, ఫైర్ రెడ్ పెయింట్ ఆప్షన్లు, ఎం-స్పెషిఫిక్ ఓఆర్వీఎం హౌసింగ్స్, కిడ్నీ గ్రిల్లె



ఫినిష్డ్ బ్లాక్ ఎక్స్‌టీరియర్ డిజైన్ తోపాటు 2024- బీఎండబ్ల్యూ ఎం340ఐ అందుబాటులో ఉంటుంది. రాప్ రౌండ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, అడాప్టివ్ హెడ్ ల్యాంప్స్ విత్ బ్లూ హై లైట్స్, వారియబుల్ లైట్ కంట్రోల్, కార్నరింగ్ లైట్స్, న్యూ 19- అంగుళాల ఎం-స్పెక్ అల్లాయ్ వీల్స్ విత్ ఎం-స్పోర్ట్ బ్రేక్స్‌తో అప్‌డేట్ చేశారు. 2024- బీఎం డబ్ల్యూ ఎం340ఐ కారు క్యాబిన్‌లో బ్లూ కాంట్రాస్ట్ స్టిచింగ్ తోపాటు అల్ కంతారా/సెన్సాటెక్ లో అప్‌హోల్‌స్టరీ, బీఎండబ్ల్యూ లైవ్ కాక్ పిట్ ప్రొఫెషనల్, కర్వ్డ్ 14.9 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ డిస్ ప్లే, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, 12.3 అంగుళాల డిజిటల్ క్లస్టర్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఇంకా బీఎండబ్ల్యూ డిజిటల్ కీ కూడా ఉంటుంది. కంపాటిబుల్ స్మార్ట్ ఫోన్ సాయంతో డోర్ హ్యాండిల్‌ను అన్ లాక్ చేయొచ్చు. స్మార్ట్ ఫోన్ చార్జింగ్ క్రెడిల్ లో పెట్టగానే డ్రైవర్ పుష్ బటన్ నొక్కి స్టార్ట్ చేయొచ్చు. త్రీ జోన్ క్లైమేట్ కంట్రోల్, 16-స్పీకర్ హార్మాన్ కార్డోన్ సరౌండ్ సౌండ్ సెటప్, డ్రైవర్ కోసం హెడ్ అప్ డిస్ ప్లే ఉంటాయి.
సేఫ్టీ కోసం బీఎండబ్ల్యూ ఎయిర్ బ్యాగ్స్, 360-డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా, కార్నరింగ్ బ్రేక్ కంట్రోల్, టీపీఎంఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. 3.0 లీటర్ల టర్బో చార్జ్ ఇన్ లైన్ సిక్స్ సిలిండర్ ఇంజిన్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 374 బీహెచ్పీ విద్యుత్, 500 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిసన్ ఆప్షన్ తో వస్తోంది. వారియబుల్ షాక్ అబ్జార్బర్ అడ్జస్ట్‌మెంట్ తోపాటు అడాప్టివ్ ఎం-స్పెసిఫిక్ సస్పెన్షన్ ఉంటుంది. కంఫర్ట్, స్పోర్ట్, స్పోర్ట్‌ం డ్రైవింగ్ మోడ్స్‌లో లభిస్తుందీ కారు. డైనమిక్ స్టెబిలిటీ కంట్రల్ కోసం అదనపు సెట్టింగ్స్ ఉంటాయి. రోడ్డు పరిస్థితులకు అనుగుణంగా డ్రైవింగ్ స్టైల్ మార్చుకోవచ్చు.

# ఈ ఎన్నికల్లో 175 సీట్లలో అధికార కూటమిదే గెలుపు : అజిత్‌పవార్

**హైదరాబాద్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి' కూటమి గెలుపు తథ్యమని, మూడు పార్టీలు కనీస ఉమ్మడి కార్యక్రమంతో రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాయని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అన్నారు. తమ కూటమి 175 సీట్లు గెలుచుకుంటుందని ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. బారామతి నియోజకవర్గం నుంచి తాను కనీసం లక్ష ఓట్ల అధిక్యంతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఉత్తరాది రాజకీయాలు, దక్షిణాది రాజకీయాలు భిన్నంగా ఉంటాయని, మహారాష్ట్ర ఎన్నికలు పూర్తిగా భిన్నమైనవని అజిత్ పవార్ చెప్పారు. 1985 నుంచి మహారాష్ట్రలో ఓ ఒక్క పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించలేదని, ఈసారి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని అన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఎవరో ఒకరి సహాయం తీసుకోక తప్పదని చెప్పారు. నవాబ్ మాలిక్‌కు టిక్కెట్‌పై అడిగినప్పుడు.. అది తన ఒక్కడి నిర్ణయం కాదని, కూటమి కలిసికట్టుగా టిక్కెట్లు ఇచ్చిందని



చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లపై తాము ఇచ్చిన నినాదం గురించి 'మహా వికాస్ అఘాడి' తప్పుడు ప్రచారం చేసిందని అజిత్ పవార్ ఆరోపించారు. అదే జరిగితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్‌లను ఆపేస్తారని, దేశాన్ని హిందూ దేశంగా ప్రకటిస్తారని అంటూ ప్రతిపక్ష కూటమి తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసిందని విమర్శించారు. అలాంటివేవీ ఈ దేశంలో జరిగే ప్రసక్తే లేదని అన్నారు. పవార్ కుటుంబంలో చిచ్చుపై మాట్లాడుతూ.. ప్రభుత్వంలోకి వెళ్దామని ఎన్నోసార్లు శరద్ పవార్‌తో తమ ఎమ్మెల్యేలు చెప్పారని,
ఆ సమయంలో ఆయన తన రిటైర్‌మెంట్‌ను ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకున్నారని చెప్పారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..